జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం



మంగళవారం | 16 | జూన్ | 2026 | పేజీలు : 8

# చదువుతోనే ఉజ్వల భవిష్యత్.. ఎమ్మెల్యే రాగమయి

- ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నత సౌకర్యాలు ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జూన్ 15 (ప్రజాజ్యోతి)** చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా,పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ

మిగతా 2 లో...




# మోగిన బడి గంట

## పాఠశాలకు తిరిగి స్వాగతం

5 లో..

- పాఠశాల వైపు విద్యార్థుల అడుగులు!
- మధుర జ్ఞాపకాలకు విరామం.. పుస్తకాలతో నవశకం
- పాఠశాలల్లో సిద్ధమైన స్వాగత ఏర్పాట్లు

సెలవుల సందడి ముగిసింది. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. నెలల తరబడి ఆటపాటలతో, పల్లెటూరి ఒడిలో అమ్మమ్మ, తాతయ్యల ప్రేమను ఆస్వాదిస్తూ గడిపిన విద్యార్థులు, మళ్ళీ పుస్తకాల బాట పట్టేందుకు సిద్ధమయ్యారు.

● నేలకొండపల్లి, ప్రజాజ్యోతి

# ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



- జూన్ 16 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్‌ను విస్తృతంగా నిర్వహించాలి
- జూన్ 28న పల్స్ పోలియో బూత్ డే, 29-30 తేదీల్లో ఇంటింటి సందర్శనలను పకడ్బందీగా చేపట్టాలి
- జూలై 13న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం, జూలై 20న మాప్-అప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఓఆర్ఎస్, జింక్ వినియోగం, చేతులు కడుక్కోవడం, పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలి
- అర్హులైన ఏ ఒక్క చిన్నారి కూడా కార్యక్రమాలకు దూరం కావద్దు
- నులి పురుగుల నివారణ, పల్స్ పోలియో, డయేరియాపై అవగాహన కార్యక్రమాల నిర్వహణ పట్ల సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం, పల్స్ పోలియో కార్యక్రమం, స్టాప్ డయేరియా క్యాంపెయిన్ అమలుపై

మిగతా 2 లో...

# అక్రమ రవాణా భయంతో... విద్యుత్ స్థంభం ను డీకొట్టిన ట్రాక్టర్

- ట్రాక్టర్ల ను అదుపులోకి తీసుకున్న గ్రామస్తులు



**నేలకొండపల్లి, జూన్ 15 ప్రజాజ్యోతి:** అక్రమం ఇసుక రవాణా... ఎవరైనా పట్టుకుంటారని...భయంతో అతి వేగంగా వెళ్తూ... గ్రామంలో నడి బొడ్డున విద్యుత్ స్థంభం ను డీకొట్టటంతో విరిగిన స్థంభం... గ్రామస్తులు డ్రైవర్లును... ట్రాక్టర్ల ను అధీనంలోకి తీసుకున్నారు... వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీ నుంచి అక్రమంగా ఇసుక ప్రతీ రోజు

మిగతా 2 లో...

# వరద నష్ట నివారణకు పటిష్ట కార్యాచరణ

- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్
- ప్రాణ, ఆస్తి నష్ట నివారణే ప్రధాన లక్ష్యం
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- లోతట్టు ప్రాంతాలు, ముంపు రహదారులు, బలహీన చెరువు కట్టలపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ముంపు గ్రామాలు, కట్ ఆఫ్ ప్రాంతాలను ముందుగానే గుర్తించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలి
- విద్యుత్ ప్రమాదాలు, పాత భవనాల కూల్చివేతలు, చెట్ల విరుగుడు ఘటనలపై అప్రమత్తంగా ఉండాలి
- వరదల అనంతరం వ్యాధుల నివారణకు ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలి
- వరద విపత్తుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రానున్న వర్షాకాలంలో వరద నష్ట నివారణకు పటిష్ట కార్యాచరణ చేయాలని, అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరద విపత్తుల నిర్వహణ సన్నద్ధతపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్

మిగతా 2 లో...

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ...



(మొదటి పేజీ తరువాయి... )

గత కాలంతో పోలిస్తే, ప్రస్తుతం ఉన్న రోజుల్లో 100% రిజల్ట్ ప్రభుత్వ పాఠశాలలో వస్తున్నాయని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులు చదువు కోసం ఎంతవరకైనా వెళ్లి, వాళ్ళ ఖర్చును భరించిదాము అనే ఉద్దేశంతో ఉన్నారని, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని, మంచిగా చదవాలని, విద్యార్థులకు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని మెరుగుపరిచారని వారికి అభినందనలు తెలియజేశారు. మేము చదువుకునే రోజుల్లో ఎంతో దూరం నడిచి వెళ్లాల్సి వచ్చేదని, ఆ రోజుల్లో మహిళలను చదవనిచ్చేవారు కాదని, ఎంతో కష్టపడి చదువుకోవటం వల్ల ఉన్నత స్థితిలో ఉన్నామని, భక్తిశ్రద్ధలతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు మీదేనని, మీ చదువు సంస్కారంతో కూడిన చదువు కావాలని, దీని వల్ల సమాజానికి, తల్లిదండ్రులకి ఉపాధ్యాయులకు గొప్ప కీర్తి లభిస్తుందని అన్నారు. మిడ్ డే మీల్స్ సైతం ఉపాధ్యాయులు దగ్గరుండి మంచిగా అందిస్తున్నారని, ప్రతి విద్యార్థి మంచిగా చదువుకోవాలని, పాఠశాల తొలి రోజు వచ్చి మిమ్మల్ని ఆశీర్వదించాలని, మీ పాఠశాలకు వచ్చానని తెలియజేశారు. ఇదే పాఠశాలలో 500 మార్కులు సాధించడం అభినందనీయమని, విద్యార్థులకు అల్పాహారం, పాలు, యూనిఫామ్ వంటివి ఉచితంగా సంక్షేమ పథకాలు అందిస్తుంటే, పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చదివించడం విడ్డూరమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇంకా మంచి రిజల్ట్ రావాలని, మంచిగా చదవాలని, మీ అందరి కోసం నేను అండగా ఉంటానని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, యుపిఎస్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు శైలా కుమారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా భయంతో... విద్యుత్ స్థంభం ను డీకొట్టిన ట్రాక్టర్





(మొదటి పేజీ తరువాయి... )

పెద్ద ఎత్తున తెలంగాణ లోకి వస్తుంది. వయా నేలకొండపల్లి మండలం నుంచి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారు. రోజు మాదిరిగానే... సోమవారం నాలుగు ఇసుక ట్రాక్టర్లు నేలకొండపల్లి కి వస్తున్నాయి. మండలం లోని మంగాపురం తండా గ్రామంలోకి రాగానే... డ్రైవర్ల ఏమన్నుకున్నారో ఏమో కానీ అతివేగంగా ట్రాక్టర్లు నడిపారు.... అంతే ఓ ట్రాక్టర్ గ్రామనడిబొడ్డులో ఉన్న విద్యుత్ స్థంభం ను బలంగా డీకొట్టింది. అంతే స్థంభం విరిగి తీగలు వేలాడాయి. స్థంభం విరిగిన సమయంలో విద్యుత్ సరఫరా జరుగుతుంది. తీగలు చేతికి అందే ఎత్తులో వేలాడాయి. ప్రమాదం ను గమనించి వెంటనే విద్యుత్ సరఫరా ను నిలిపివేశారు. ప్రమాదం సమయంలో శబ్దం కు గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గ్రామంలో కూడ అంత వేగంగా ఎందుకు నడుపుతున్నారని నిలదీశారు. అయితే మద్యం మత్తులో ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. రోడ్డు పై చిన్న పిల్లలు, వృద్ధులు తిరుగుతున్నారు. వారిని కూడ ఢీకొడతారా అని ప్రశ్నించారు. అక్రమంగా ఇసుక తరలింపు మా గ్రామం నుంచి వెళ్లవద్దని గ్రామస్తులు ట్రాక్టర్లు ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమం బరితెగించి..పట్టపగలే దర్జాగా అక్రమం జోరుగా సాగుతుంది. మరి అధికార యంత్రాంగం ఏ సమాధానం చెబుతుందో వేచి చూడాల్సిందే మరి....

# ప్రతి చిన్నారికి ఆరోగ్య భద్రత కల్పించడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి... )

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూన్ 16 నుండి జూలై 31, 2026 వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలోపు పిల్లల్లో డయేరియా కారణంగా సంభవించే మరణాలను నివారించడం, ఓఆర్ఎస్, జింక్ వినియోగంపై అవగాహన పెంపొందించడం, సురక్షిత త్రాగునీరు, పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం వంటి అలవాట్లను ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. క్యాంపెయిన్‌లో భాగంగా ఓఆర్ఎస్, జింక్ మాత్రల పంపిణీ, చేతులు కడుక్కోవడంపై ప్రదర్శనలు, త్రాగునీటి నాణ్యత పరీక్షలు, అంగన్‌వాడీలు, పాఠశాలలు, గ్రామా ల్లో అవగాహన కార్యక్రమాలు, తల్లులకు ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తల్లిపాలను కొనసాగించడం, పరిశుభ్రమైన త్రాగునీరు వినియోగించడం, సబ్బుతో చేతులు కడుక్కోవడం వంటి అంశాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లలకు జ్వరం, రక్త విరేచనాలు, నీరు తాగలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించారు. జూన్ 28,2026న బూత్ డే నిర్వహించి, జూన్ 29,30 తేదీలలో ఇంటింటి సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో నిరోధక రెండు చుక్కల మందు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 0–5 సంవత్సరాల పిల్లలు 80,411 మంది ఉన్నారని తెలిపారు. వీరందరికీ పోలియో చుక్కలు అందించేందుకు 1,148 పోలియో బూత్‌లు, 30 మొబైల్ బృందాలు, 34 ట్రాన్సిట్ పాయింట్లు, 4,375 మంది సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలతో పాటు వలస కూలీల పిల్లలు, పట్టణ మురికివాడల పిల్లలు, నిర్మాణ స్థలాలు, ఇటుక బట్టీలు, సీజనల్ వలస కుటుంబాల పిల్లలు, గతంలో పోలియో మందు వేయించని కుటుంబాల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పోలియో కార్యక్రమం జరిగే రోజుల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ట్రాన్సిట్ బృందాలను ఏర్పాటు చేసి ప్రయాణికుల పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలనిసూచించారు. సంక్షేమ, విద్యాశాఖలు పూర్తి సహకారం అందించాలని కోరారు .అనంతరం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహణపై సమీక్షించారు. ఈ కార్యక్రమం జూలై 13, 2026న, మాప్–అప్ కార్యక్రమం జూలై 20, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 2,89, 533 మంది పిల్లలు ఉండగా, అందు లో 1–5 సంవత్సరాల అంగన్ వాడీ పిల్లలు 60,833 మంది, 6–19 సంవత్సరాల పాఠశాల విద్యార్థులు 2,28, 700 మంది ఉన్నారని వివరించారు. నులిపురుగుల వల్ల కలిగే రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలను నివారించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు అర మాత్రలు , రెండు సంవత్సరాలు పైబడి, పూర్తి మాత్ర ఇవ్వాలని, మూడు సంవత్సరాలు పైబడిన పిల్లలకు మాత్రను అందించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు ఈ కార్యక్రమంలో చురుకుగా భాగస్వామ్యం కావాలని కోరారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఎంఈఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు, ఇతర లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేసి స్టాప్ డయేరియా క్యాంపెయిన్, పల్స్ పోలియో కార్యక్రమం, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ఏ ఒక్క చిన్నారి కూడా ఈ కార్యక్రమాలకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిప్యూటీ డెమో కేవి రాజు, సంబంధిత జిల్లా అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరద నష్ట నివారణకు పటిష్ట కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి... )

కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, 2024 లో జిల్లాలో సంభవించిన భారీ వరదలను దృష్టిలో ఉంచుకొని, ముందస్తు సన్నద్ధతపై కార్యాచరణ చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో ముందస్తు సిద్ధతే ప్రాణ నష్టాన్ని తగ్గించే మార్గమని అన్నారు. వరదలు ముందస్తు హెచ్చరికలు లభించే విపత్తులని, సరైన ప్రణాళికతో సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని తెలిపారు. వరదల సమయంలో ప్రధానంగా లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే ముఖ్య బాధ్యత అని అన్నారు. మానవ ప్రాణాలు, పశువుల ప్రాణనష్టం జరగకుండా చూడడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి దానికి అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి ఆధ్వర్యంలో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలు కీలకంగా పనిచేయాలని పేర్కొన్నారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు. 1077 టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వెంటనే సమాచారాన్ని అందించేందుకు సంబంధిత అధికారుల కాంటాక్ట్ బుక్ సిద్ధంగా ఉండాలని తెలిపారు. నీటి మట్టాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ముంపుకు గురయ్యే గ్రామాలు, ప్రభుత్వ సంస్థలు, సంబంధాలు తెగిపోయే గ్రామాల జాబితా, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇళ్ల వివరాలు ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ఎన్ని కుటుంబాలను తరలించాల్సి వస్తుందో, ఎన్ని పునరావాస కేంద్రాలు అవసరమవు తాయో, అందులో అవసరమైన సౌకర్యాలు ఏమిటో అన్న వివరాలతో ముందస్తు నివేదికలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో, ఎంఈఓ, ఎంపీఓ, తహసీల్దార్, పోలీస్ అధికారులు, వైద్య సిబ్బంది, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులు సభ్యులుగా మండల స్థాయి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయా మండలాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పాత ఇళ్లు కూలిపోవడం వల్ల ప్రాణనష్టం సంభవిస్తున్నందున కూలిపోయే ప్రమాదంలో ఉన్న భవనాలను ముందుగానే గుర్తించి నోటీసులు జారీ చేయాలని సూచించారు. వరద నీరు ప్రవహించే కల్వర్టులు, క్రాస్ రోడ్లు, లోతట్టు రహదారుల వద్ద ప్రజలు దాటేందుకు ప్రయత్నించి ప్రమాదాలకు గురవుతున్నారని, అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి వరదల సమయంలో పూర్తిగా మూసివేయాలని తెలిపారు. ప్రజలు దాటరాదని ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు కాపలా సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్ల కూడా ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ప్రతి మండలంలో భారీ చెట్లను గుర్తించి కొమ్మలు తొలగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మండలంలో వుడ్ కట్టింగ్ యంత్రం అందుబాటులో ఉండాలని తెలిపారు. వర్షాకాలంలో పెచ్చులు ఊడిపోయే ప్రమాదంలో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను గుర్తించి ప్రమాదకర గదులను వినియోగించరాదని సూచించారు. ముంపుకు గురయ్యే పాఠశాలల విషయంలో స్థానిక పరిస్థితులను బట్టి సెలవులు మంజూరు చేయాలని తెలిపారు. లోతట్టు, దూర ప్రాంత గ్రామాలు, కట్ ఆఫ్ గ్రామాలను ముందుగానే గుర్తించి అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అత్యవసర వైద్య సేవలు అవసరమయ్యే వారికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వరదల అనంతరం వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు అవసరమైన స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. గత అనుభవాల ఆధారంగా ముంపు గ్రామాలు, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సమీపంలోనే పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తాళ్లు, టార్చ్‌లైట్లు, బోట్లు వంటి అవసరమైన సామగ్రిని సిద్ధంగా ఉంచాలని, ఎస్డ ీఆరఎఫ్ బృందాలు ఒక కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలో మంచి ఈత తెలిసిన వ్యక్తుల జాబితా సిద్ధంగా ఉంచాలని సూచించారు. విపత్తు సమయంలో హీరోలాగా ప్రవర్తించడం ప్రమాదాన్ని పెంచుతుందని, వాలంటీర్లు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు. ముందస్తు సిద్ధతతో 99 శాతం ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. వాగులు, చెరువులు, ఎగువ జిల్లాల నీటి మట్టాలు, ట్రిగ్గర్ పాయింట్లు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వాగులతో అనుసంధానమైన చెరువుల నీటి మట్టాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని తెలిపారు. చెరువు కట్టల్లో బలహీనతలు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువులకు గండిపడకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులు ప్రధాన కార్యస్థానంలో అందుబాటులో వుంటూ, అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరదల అనంతరం దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల ముప్పు ఎక్కువగా ఉంటుందని, మున్సిపల్, పంచాయతీ శాఖలు వైద్య ఆరోగ్య శాఖతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, పారిశుధ్య చర్యలు చేపట్టాలని, తాగునీటి లీకేజీలను అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ ఈ సందర్భంగా మండలాలు, మునిసిపాలిటీల వారీగా గత వరదల్లో సంభవించిన నష్టాలు, వాటిని ఎదుర్కొన్న తీరు, రాబోయే వర్షాకాలంలో సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్వో సిహెచ్. రామ్మూర్తి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, మునిసిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంత కంటి వైద్య శిబిరం విజయ వంతం

- ప్రారంభించిన పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు



**బోనకల్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను పురస్కారించు కొని ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్,మండల కాంగ్రెస్ పార్టీ సహ కారం తో ఆశ్రయ సేవా సొసైటీ ఆధ్వర్యం లో సోమవారం రక్త దాన శిబిరం, ఉచిత దంత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామ కోటేశ్వరరావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపద లో ఉన్న వారికి సహాయం చేయడం, రక్తాన్ని మరొకరికి అందించడం ద్వారా వారి ప్రాణాన్ని నిలబెట్టడం చాలా గొప్ప విషయం అని అనేక చోట్ల రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆశ్రయ సేవా సొసైటీ సభ్యులను అభినందించారు. మండల ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత దంత కంటి వైద్య పరీక్షలను వినియోగించు కున్నారు..ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు మోదుగు సుదీర్ బాబు, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు,రావినూతల సర్పంచ్ భూక్యా బద్రు నాయక్, ముష్టికుంట సర్పంచ్, పిల్లలమర్రి నాగేశ్వరావు, మాజీ సర్పంచ్ ఎర్రం శెట్టి సుబ్బారావు, బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, గాంధీ పదం కన్వీనర్ పాసంగుల పాటి కోటేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ నల్లమోతు సత్యనారాయణ, రావినూతల సహకార సంఘం అధ్యక్షులు మైనేని నారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిమ్మతోట జన ప్రియ కుమార్, జెట్టం పుల్లయ్య, తమ్మారపు వెంకటేశ్వర్లు, అంతోటి వెంకటేశ్వర్లు, సాదం కొండల రావు, కళ్యాణపు నాగేశ్వరావు, భాగం నాగేశ్వరరావు, హేమోను ఆశ్రయ సేవా సొసైటీ అధ్యక్షులు ఇరుగు నవీన్, సభ్యులు కటకం రత్నాకర్, మంద వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు

- ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద పూజా కార్యక్రమం
- అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నాయకులు



**బోనకల్,జూన్ 15 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ స్థానిక దాసాంజనేయ స్వామి దేవాలయం వద్ద భట్టి విక్రమార్క పేరు మీద పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సాయంత్రం గ్రామ ప్రజల మధ్య కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దేగల వేలాద్రి, మాజీ ఎస్సీ సెల జిల్లా జనరల్ సెక్రెటరీ,గ్రామ కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్ కమిటీ సభ్యులు పంది రామరావు,గొడుగు క్రిష్ణ,ఉసికల రమేష్,పిట్టల నాగేశ్వరరావు,గొర్రెముచ్చు ఆనందరావు,గంగధరి శ్రీను,చిన్నబోయిన అప్పారావు,ఉసికల జే.వి.రత్నం,ఉసికల శ్రీనివసరావు,దేగల శ్రీనివాసరావు,యాం డ్రాతి నరసింహారావు, పంది వెంకట్రావు,వేల్పుల వెంకట్రావు,గంగుల రాంబాబు,బొల్లెపొగు ఏసు,నాగేశ్వరరావు,ముత్తవరపు బుల్లెయ్య, మేకల రాజేష్, పంది రామకృష్ణ, అన్వేష్ తదితరులు ఉన్నారు.

## బంజరాయి భూములకు పట్టాలు ఇవ్వాలి

- ప్రజావాణిలో తాహాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన గిరిజన సంఘ నాయకులు

**బోనకల్, జూన్ 15(ప్రజా జ్యోతి ):** గిరిజన రైతులు సాగు చేసుకుంటున్న బంజరాయి భూములకు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ గిరిజన సంఘం నాయకులు, గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ పంతు అన్నారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నూతన తహసిల్దార్ చల్లూరి సుధాకర్ ను సోమవారం గిరిజన సంఘం నాయకులు పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు మాట్లాడుతూ... బంచరాయి భూములను సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు పట్టా భూములు ఇవ్వాలని, పెంకుటిల్లలో నివాసముంటున్న గిరిజనులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని, సేవాలాల్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని, ఐటిడిఎ ద్వారా వచ్చే రుణాలు ఎక్కువ సంఖ్యలో ఇవ్వాలని, పెన్షన్లు ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలనీ తదితర సమస్యల మీద వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం అధ్యక్షులు కార్యదర్శి లావూరి వెంకటేశ్వర్లు , బానోతు నాగేశ్వరరావు, పదో వార్డు మెంబర్ ధరావత్ కృష్ణ ,గిరిజన సంఘం పెద్దలు భానో త్ శరీరాములు, బానోతు సాధు, లావూరి హుస్సేన్, డివైఎఫ్ఐ నాయకులు ధరావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

- పాల్గొన్న సర్పంచ్ కాటేపల్లి అశ్విని, ఉప సర్పంచ్ పల్లా కొండలరావు



**బోనకల్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం పుస్తకాలు పంపిణీ చేశారు. వేసవి సెలవులు అనంతరం పాఠశాల పునః ప్రారంభం అయింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పిల్లలకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలతో పాటు ఈ ఏడాది నుంచి ఉచితంగా విద్యా కిట్ అందిస్తుందని, ప్రీ ప్రైమరీ స్కూల్ కూడా మంజూరైందని ప్రధానోపాధ్యాయులు ముదిగొండ కృష్ణ ప్రసాద్ తెలిపారు. సర్పంచ్ కాటేపల్లి అశ్విని శేఖర్, ఉప సర్పంచ్ పల్లా కొండలరావులు మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి రిజల్ట్స్ వస్తున్నాయని, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున పేరెంట్స్ ఆలోచించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం పాఠశాలలో బల్లలను రిపేర్ చేయించారు. పంచాయతీ సిబ్బంది పాఠశాల ప్రాంగణంలోనూ, వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ దుండేటి అనిత, సిపిఎం ఒకటవ శాఖ కార్యదర్శి బండి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఏడునూతల నేతాజీ, కొండేటి ప్రవీణ్, కర్లపాటి బాలకృష్ణ, బోనకల్ సిపిఎం నాయకులు మచ్చా గురవయ్య, కోల నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ వర్కర్స్ కొత్తపల్లి రమేష్, బోయన సుధాకర్, దరిశ రాము, వెల్డర్ మండెపుడి గోర్కి పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టిన రోజు

- ముఖ్య అతిథులుగా సుడా చైర్మన్ పువ్వాళ దుర్గప్రసాద్
- మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు

**చింతకాని జూన్ 15ప్రజాజ్యోతి :** చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆశ్రయ సేవా సొసైటీ సహకారంతో తలసేమియా పిల్లలకు రక్తదాన శిబిరం ఉచిత కంటి పరీక్షలు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచమర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో చింతకాని మండల కేంద్రంలోని సోమవారం ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులు మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి కొత్త జీవితం అందించవచ్చని పేర్కొన్నారు. యువత సేవా భావంతో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.అనంతరం. భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి గురించి వారు మాట్లాడుతూ..మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్న భట్టి విక్రమార్క నాయకత్వం ఆదర్శప్రాయమని కొనియాడారు.భట్టి విక్రమార్క గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఆవుల నాగేశ్వరావు ఆధ్వర్యంలో వెయ్యి మందికి ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో..మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్చార్జీలు, సొసైటీ డైరెక్టర్లు,గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ ఎంపిటిసిలు సర్పంచులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## దళిత స్మశాన వాటికకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ప్రజావాణిలో ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసిన దళిత నాయకులు



**బోనకల్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో స్థానిక దళిత స్మశాన వాటికలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పలువురు దళిత నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు సోమవారం బోనకల్ రైతు వేదికలో ప్రజావాణిలో ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు.స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ లేదని,వర్షాకాలంలో బురదమయంగా మారుతోందని ఇక్కడ సి సి రోడ్ నిర్మించాలని అలాగే విద్యుత్ దీపాలు,నీటి సౌకర్యం లేక అంతిమ సంస్కారాలు నిర్వహించడం తీవ్ర ఇబ్బందిగా మారిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధులు హామీలు ఇస్తున్నా కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. “చనిపోయిన తర్వాత కూడా దళితులకు గౌరవం దక్కడం లేదన్నారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం అన్నారు. వెంటనే ఎస్సీ కార్పొరేషన్ నిధులు, మండల పరిషత్ నిధులతో ప్రహరీ గోడ, సీసీ రోడ్డు, షెడ్, మంచినీటి సౌకర్యం, కరెంట్ సౌకర్యం కల్పించాలినీ నాయకులు అధికారులను కోరారు.

### ››› ఎంపీడీవో రమాదేవి వివరణ...

ఈ విషయంపై స్థానిక ఎంపీడీవో రమాదేవి మాట్లాడుతూ... స్థానిక పాలక వర్గం లేకపోవడం వలన,నిధులు లేకపోవడం చేత మేము ఏమి చేయలేమని, ఏదైనా ఉంటే స్థానిక పంచాయతీ నిధుల నుండి ఉపయోగించుకోవాలని, లేదా మీరే ఏదైనా దాతల సహాయం కోరి అక్కడకు కావలసిన సదుపాయాలను కల్పించుకోవాలని, లేదా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. వినతి పత్రం అందజేసిన వారిలో దళిత నాయకులు మంద అశోక్, ఇరుగు పుల్లారావు, అంతోటి రవి ప్రసాద్ లు ఉన్నారు.

# మర్లపాడు గ్రామంలో గూడు కోల్పోయిన పేదలకు పరిహారం ఇప్పించండి సారు

- ప్రజావాణి లో తహశీల్దార్ కు సీపీఎం వినతి



**వేంసూరు,జూన్15 ప్రజాజ్యోతి :** జూన్ 10 వ తేదిన ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలంలో పలు గ్రామాలలో ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు జరిగి భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసిన విషయం,ఆస్తి నష్టం,ధాన్యం నష్టం జరిగిన విషయాలు పాఠకులకు విదితమే.దాంతో మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో కందుకూరు గ్రామం వెళ్ళే రహదారిలో గల దళిత వాడ లో పేదలైన సాధు నాగదివ్య శరత్ బాబు, సాధు సరోజినీ ఇస్త్రయ్య,సాధు ఝాన్సీ వెంకటేశ్వరరావు,రావూరి హేమలత నాగేష్ అనే వారు నివాసం ఉంటున్న తమ గూడులపై రేకులు ధ్వం సం అయి అట్టి గృహాలలో ఉన్న టీవీ, ఫ్యాన్స్, కూలర్లు తడిచి పాడయిన దుస్థితి ఏర్పడింది.అట్టి విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అట్టి నష్టపోయిన పేదల కుటుంబాలకు తక్షణమే జాతీయ, రాష్ట్ర ప్రకృతి విపత్తుల చట్టం కింద నష్ట పరిహారం ఇప్పించి వారిని ఆదుకోండి సారు అంటూ సోమవారం వేంసూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సీపీఎం నేత మల్లూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని తహశీల్దార్ జె.మాణిక్ రావు కు ఇచ్చారు.బాధితులు,సీపీఎం నేత సాధు శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భట్టి పుట్టినరోజున తలసేమియా బాధితుల కోసం రక్తదానం

- మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత

**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా, తలసేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలను కాపాడేందుకు మధిర నియోజకవర్గ యువజన నాయకులు తుమాటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సామినేని సుజాత స్వయంగా రక్తదానం చేసి మానవత్వాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ,మధిర నియోజకవర్గ రూపురేఖలను మార్చిన ఘనత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకే దక్కుతుందని కొనియాడారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన రాత్రింబవళ్లు శ్రమిస్తున్నారని,మధిరను రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అని అన్నారు.భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మధిరలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు.నియోజకవర్గంలోని గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల,నిరంతర తాగునీటి సరఫరా కోసం ప్రత్యేక నిధులు కేటాయించి పనులను వేగవంతం చేశారు అని తెలిపారు.అలాగే ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయికి ధీటుగా బలోపేతం చేయడంతో పాటు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు అత్యాధునిక వైద్య సేవలు అందేలా భట్టి విక్రమార్క ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.

**రైతాంగ సంక్షేమం....**నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ,డొంక రోడ్లకి నిర్మాణం,పెండింగ్ పనులను పూర్తి చేయడం ద్వారా రైతులకు అండగా నిలిచారని కొనియాడారు.మన ప్రియతమ నాయకుడు భట్టి విక్రమార్క పుట్టినరోజున తలసేమియా వంటి ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న అమాయక పిల్లల ప్రాణాలు కాపాడేందుకు రక్తదాన చెయ్యటం ఎంతో సంతృప్తిని ఇచ్చింది అని అన్నారు.ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేసి తలసేమియా బాధితులకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు.భట్టి విక్రమార్క భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని రక్తదానం చేశారు.



# ఆల్ ఇండియా జేఈఈ ర్యాంకర్ ను సన్మానించిన నవతరం సేవా సంస్థ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఇంజనీరింగ్ విభాగం విభాగంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈ ఈ అడ్వాన్స్ ఫలితాలలో ఆలిండియా 1927 ర్యాంకు సాధించిన మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామానికి చెందిన బొబ్బిళ్ళ పాటి విక్టర్ పాల్ ను ఆదివారం రాత్రి నవతరం స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు దోమందల సామ్యూల్ అధ్యక్షులు కోటా లోకేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికే గర్వకారణమైన ఐఐటి మద్రాస్ యూనివర్సిటీలో సీటు సంపాదించిన పాల్ ను ఆదర్శంగా తీసుకోవాలని విద్య ద్వారానే సాంఘిక ఆర్థిక అసమానతలను రూపుమాపవచ్చు అని విద్య ద్వారానే ఉన్నతమైన జీవన విధానాన్ని కొనసాగించవచ్చని పేదరికాన్ని జయించాలంటే కేవలం విద్య ద్వారానే సాధ్యమని ఈ సందర్భంగా వారు కొనియాడారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి విద్యాసాగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బిళ్ళ పాటి బాబు రావు యూత్ నాయకులు కొత్తపల్లి ప్రశాంత్ నవతరం సభ్యులు కొర్లపాటి శ్రీనివాసరావు కుంపటి శ్రీనివాసరావు సగ్గుర్తి ముత్యాలరావు కొర్లపాటి వెంకటేశ్వరరావు సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్ రావు భీమవరం ఉపసర్పంచ్ కోట ఆదాం వార్డు సభ్యులు మడపల్లి చక్రి బొబ్బిళ్ళ పాటి శ్యామ్ సన్ నందిగం సందీప్ మడుపల్లి బాబు బొబ్బిళ్ళ పార్టీ నాగేశ్వ రావు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్, పాలకవర్గం



**మధిర ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,మధిర నియోజకవర్గ శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని మధిర మున్సిపల్ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ చైర్మన్ ఛాంబర్ లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.ఈ వేడుకల్లో మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత,మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొని డిప్యూటీ సీఎంకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మధిర నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మన ప్రియతమ నాయకుడు భట్టి విక్రమార్క మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, వారి నాయకత్వంలో మధిర నియోజకవర్గం మరిన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

# బడి గంట మోగింది శకునం ఆపింది




**వేంసూరు జూన్ 15 ప్రజాజ్యోతి** రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణలో బడి గంట మోగింది వేసవి సెలువలు ముగించుకొని మరల తరగతులు ప్రారంభించడానికి సర్కారు సోమవారం నుంచి బడిబాట కార్యక్రమం అలాగే స్కూలు ఓపెనింగ్ చేయడం జరిగింది చాలా ప్రతిష్టాత్మకంగా ఈసారి ప్రభుత్వం స్కూల్లో మంచి వసతులతో పిల్లలకు మంచి విద్యను అలాగే పౌష్టిక ఆహారాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పంతో ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది కానీ చాలా మంది పిల్లల తల్లిదండ్రులు అమావాస్య కావడంతో పిల్లలను అమావాస్య రోజున స్కూలుకు పంపించటం ఇష్టం లేక చాలామంది పిల్లలు సోమవారం స్కూల్ కి వెళ్లలేకపోవడం జరిగింది ఆధునిక టెక్నాలజీలో కంప్యూటర్తో పరుగులు పెడుతున్న నేడు ప్రపంచంలో అమావాస్య అంటూ పిల్లలు తల్లిదండ్రులు పిల్లల్ని స్కూలుకు పంపకపోవడం నిజంగా విచిత్రంగానే ఉంది మరి ముఖ్యంగా పల్లెటూర్లో ఈ యొక్క సెంటిమెంట్ చాలా బాగా పండుతుంది ఎందుకంటే ప్రతి దానికి కూడా వాళ్ళు ముహూర్తాలు చూసుకోవటం సర్వ సాధారణమఅయిపోయింది కానీ పిల్లల స్కూలు విషయంలో కూడా అమావాస్య అంటూ పిల్లలను ఆపడం అనేది చాలా విడ్డూరంగా ఉంది కొన్ని ప్రైవేటు పాఠశాల అయితే వాళ్ళ స్కూల్ పూర్తిగా నిలిపివేయడం జరిగింది. వాళ్ళందరూ బుధవారం నుంచి స్కూలు ప్రారంభించడం జరుగుతుంది. మొత్తానికి బడిబాట కార్యక్రమం రాష్ట్రంలో మోగింది కానీ శకునం పిల్లల్ని ఆపింది.

# ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ కాంగ్రెస్ ఆర్గనైజర్ సాగుర్తి ఫిలిప్ గ్రామంలోని సర్వే నెంబర్ 188, 190, 119లో ఎస్సీ ఎస్టీ వారు తాత ముత్తాతల కాలం నుంచి వ్యవసాయం చేస్తున్నారని,వీరికి వ్యవసాయ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం 32వ వార్డు బొక్కల గడ్డకు చెందిన టి.ఉమా రాణి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.కొణిజర్ల మండలం మల్లుపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన కె.రమేష్‌బాబు తనకు సర్వే నెంబర్ 24/హెచ్/6 లో 2 ఎకరాల 31 గుంటల భూమి ఉందని సీతారాం బంజర మేజర్ కాలువ నుండి మా పొలంకి పంట కాలువ ఉందని, పై భాగంలో ఉన్న రైతులు కాలువను ఆక్రమించి ఫెన్సింగ్ వేశారని సాగునీరు రావడం లేదని, తమకు కాలువ సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజెర్ల కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మోతీనగర్ కు చెందిన కే.వెంకట కృష్ణ తమ ఇంటికి మిషన్ భగీరథ పైప్ లైన్,రోడ్డు,డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సింగరేణి మండలం బొక్కలతండా గ్రామానికి చెందిన ఏ. రామారావు తన ఇంటి స్థలంలో 2 విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, వీటి వల్ల ఇంటినిర్మాణానికి ఆటంకం కల్గుతున్నందున ఆ స్తంభాలు తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎస్ఈ టిజి ఎన్పిడిసిఎల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



- పాఠశాల వైపు విద్యార్థుల అడుగులు!
- మధుర జ్ఞాపకాలకు విరామం.. పుస్తకాలతో నవశకం
- పాఠశాలల్లో సిద్ధమైన స్వాగత ఏర్పాట్లు

పాఠశాలలకు తిరిగి స్వాగతం

# మోగిన బడి గంట

**సెలవుల సందడి ముగిసింది. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయి. నెలల తరబడి ఆటపాటలతో, పల్లెటూరి ఒడిలో అమ్మమ్మ, తాతయ్యల ప్రేమను ఆస్వాదిస్తూ గడిపిన విద్యార్థులు, మళ్ళీ పుస్తకాల బాట పట్టేందుకు సిద్ధమయ్యారు.**

● నేలకొండపల్లి, ప్రజాజ్యోతి

### ♦ వినోదానికి ఫుల్‌స్టాప్.. విజ్ఞానానికి శ్రీకారం

వేసవి సెలవులు అనేగానే ముందుగా గుర్తొచ్చేవి అమ్మమ్మ, తాతయ్యల ఇళ్లు. నెలకొండపల్లి మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులందరూ పల్లెటూరి వాతావరణంలో, తోటి మిత్రులతో కలిసి చెట్లు ఎక్కడం, కబడ్డీ, కోకో వంటి ఆటలతో కాలక్షేపం చేశారు. ఈ సుదీర్ఘ సెలవుల ముగింపుతో, ఇప్పుడు ఆటపాటల నుండి పాఠశాలలోని తరగతి గదుల వైపు విద్యార్థుల దృష్టి మళ్లింది. సోమవారం నుండి విద్యార్థులు తమ వినోదపు ప్రపంచానికి ఫుల్‌స్టాప్ పెట్టి, చదువుల లక్ష్యంతో తిరిగి పాఠశాలలకు రానున్నారు.

### ♦ 'బడిబాట'తో సందడి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బడిబాట' కార్యక్రమం, పాఠశాలల పునఃప్రారంభాన్ని పండుగలా మార్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచే లక్ష్యంతో ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి, బడి వయస్సు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేశారు.

వేడుకలు: పాఠశాల ఆవరణలను తోరణాలతో, రంగురంగుల ముగ్గులతో ఉపాధ్యాయులు సుందరంగా తీర్చిదిద్దనున్నారు. బడిబాటలో భాగంగా చేరిన నూతన విద్యార్థులకు పూలమాలలు వేసి, మిఠాయిలు పంచేందుకు పాఠశాలల యాజమాన్యాలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, మరియు ఉచిత యూనిఫాంల పంపిణీకి అధికారులు సర్వం సిద్ధం చేశారు.

విద్యార్థుల భవితకు బాటలు

విద్యార్థుల మేధస్సుకు పదును పెట్టేందుకు, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారు. తరగతి గదుల్లో కొత్త పాఠాలు, ప్రాజెక్టులు, మరియు క్రీడా కార్యకలాపాలతో విద్యా సంవత్సరం సందడిగా సాగనుంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఉత్సాహంగా బడికి పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు.



### ♦ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు

ఈ నూతన విద్యా సంవత్సరం విద్యార్థులకు అద్భుతమైన జ్ఞానాన్ని అందించాలని, ఉపాధ్యాయులకు సంతృప్తికరమైన బోధనా వాతావరణాన్ని కల్పించాలని ఆకాంక్షిద్దాం. క్రమశిక్షణతో కూడిన విద్యే విజయానికి సోపానమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుకుందాం.బడి గంట మోతలతో విద్యా సంవత్సరం మంగళప్రదంగా ప్రారంభం కావాలని కోరుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందానికి మరియు తల్లిదండ్రులకు విద్యా సంవత్సర ప్రజా జ్యోతి హృదయపూర్వక శుభాకాంక్షలు.







## ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు భట్టి విక్రమార్క

● సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు, నిరంతర ప్రజా పోరాట యోధుడు శ్రీ భట్టి విక్రమార్క మల్లు జన్మదినాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని రామన్నపాలెం గ్రామంలో సర్పంచ్ వేమిరెడ్డి పరమేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి భట్టి విక్రమార్క కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరమేశ్వరి మాట్లాడుతూ, సాధారణ కుటుంబం నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టి తన కృషి, నిజాయితీ, ప్రజాసేవ పట్ల అంకితభావంతో తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు భట్టి విక్రమార్క అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నాలుగు దశాబ్దాలకుపైగా ప్రజల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని గాంధీ భావజాలాన్ని ఆచరిస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించిన భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్‌గా, శాసనసభలో కాంగ్రెస్ పక్ష నేతగా, సీఎల్పీ నాయకుడిగా అనేక కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఆయన ఎల్లప్పుడూ ముందుండేవారని ఆమె అన్నారు. ఇదే సందర్భంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తలపరెడ్డి బాలాజీ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాజకీయ చరిత్రలో మైలురాయిగా నిలిచిన "పీపుల్స్ మార్చ్ పాదయాత్ర" ద్వారా రాష్ట్రంలోని గ్రామాలు, రైతులు, యువత, మహిళలు, కార్మికులు, నిరుద్యోగుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడు భట్టి విక్రమార్క అని తెలిపారు. వేల కిలోమీటర్లు నడిచి ప్రజల బాధలను అర్థం చేసుకొని వారి స్వరాన్ని ప్రభుత్వాలకు వినిపించిన ప్రజా నాయకుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. నేడు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తూ, సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం, క్రమశిక్షణ, నిరాడంబర జీవనశైలి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క సంపూర్ణ ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉప సర్పంచ్ నందిగం ప్రభాకర్ రావు వార్డు మెంబర్ మడుపల్లి చక్రి వెన్నపూస సరస్వతి యర్రమల లక్ష్మి నారాయణరెడ్డి సంగీపు కరుణాకర్ బొబ్బిళ్ళ పాటి దేవసహాయం బలవంతపు కనకరత్నం తదితరులు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క జన్మదిన వేడుకల్లో పాల్గొన్న అంబటి



**చింతకాని, జూన్ 15, ప్రజాజ్యోతి :**మండల పరిధిలోని నాగలంచ రైల్వే కాలనీలోని గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న భట్టి విక్రమార్క ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న నాయకుడని కొనియాడారు.కార్యక్రమంలో సిలివేరి సైదులు,దివంగత మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాంపెల్లి శేషగిరి సతీమణి వసంత,వార్డ్ సభ్యులు గంట నాగేశ్వరావు,ఆరుమళ్ళ రాజేష్,భూక్యా లక్ష్మా, గంధం వెంకటరత్నం,షేక్ మోష, ఆలస్యం నర్సయ్య.తదితరులు పాల్గొని భట్టి విక్రమార్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# మల్లు భట్టి విక్రమార్క జన్మదిన పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం



**చింతకాని జూన్ 15ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి పేదల పెన్నిధి, బడుగు బలహీనల ఆశాజ్యోతి ,మల్లు భట్టి విక్రమార్క జన్మదినాన్ని పురస్కరించుకొని చింతకాని మండల కేంద్రంలోని వందనం గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు ఆధ్వర్యంలో.. భారీ అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి.. ముఖ్య అతిథులుగా..సుడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్, మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మహా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు మాట్లాడుతూ.. మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకుడని కొనియాడారు. విద్యార్థులు, రైతులు, కార్మికులు, పేద ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తూ ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నప్పటికీ ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు భట్టి విక్రమార్క అని పేర్కొన్నారు.భట్టి విక్రమార్క గారి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ భారీ అన్నదాన కార్యక్రమంలో వందలాది మంది భోజనం చేసి నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన మండల నాయకులకి, ప్రజా ప్రతినిధులకి ప్రజలకు, నాయకులకు సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కల్లూరు లో ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

- మండల అధ్యక్షుడు పోట్రు అర్జున్ రావు, పట్టణ అధ్యక్షుడు ఎస్.కె ఉస్మాన్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**కల్లూరు, జూన్ 15: ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క పుట్టినరోజును పురస్కరించుకొని పట్టణంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ నేతృత్వంలో మండల కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది అనంతరం కల్లూరు బస్టాండ్ వద్ద ప్రయాణికులకు మిఠాయిలు పంపిణీ చేసి, బట్టి విక్రమార్క జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి కృష్ణారెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆళ్లకుంట నరసింహారావు, మున్సిపాలిటీ కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, లక్ష్మిపురం సర్పంచ్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లెల్ల కృష్ణారెడ్డి, కాటేపల్లి కిరణ్, దామాల రాజు, లోకేష్, వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడులకు నామామాత్రంగా హాజరు

- అమావాస్య కావడంతో హాజరుకాని విద్యార్థులు




**నేలకొండపల్లి, జూన్ 15 ప్రజా జ్యోతి:** పాఠశాలలకు అమావాస్య ఎఫెక్ట్ పడిం ది. పాఠశాలలు ప్రారంభం సందర్భంగా... సోమవారం తొలిరోజు అంతంమాత్రమే విద్యార్థులు హాజరైయ్యారు. ప్రారంభం రోజున విద్యార్థులకు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. పచ్చటి తోరణాలు... పూలు చల్లుతూ విద్యార్థులను అహ్వానించారు. పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలను కూడ ప్రారంభించారు. పండుగ వాతావరణంలో పున ప్రారంభం జరిగింది. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు పాఠశాల లను పర్యవేక్షించారు. తొలి రోజే విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలను అందించారు.

# తొలి రోజే పుస్తకాలు,నోట్ బుక్స్ పంపిణీ

- మండల విద్యాశాఖ అధికారి. రాయల వీరస్వామి

**పాలేరు ఆర్.సీ జూన్ 15 ప్రజాజ్యోతి** విద్యా సంవత్సరం మొదటి రోజునే సోమవారం మండల విద్యాధికారి, కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఉచిత పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు,మధ్యాహ్న భోజన సౌకర్యాలను కల్పిస్తుందని రానున్న రోజుల్లో ఉదయం అల్పాహారం అందించడానికి కృషి చేస్తుందన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.




# ప్రభుత్వ బడులను మూసివేసే కుట్ర మానుకోవాలి



**పాలేరు ఆర్.సీ జూన్15 ప్రజా జ్యోతి** 27 వేల పాఠశాలలు అవసరం లేదని కేవలం 4 వేల పాఠశాలలు చాలని.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని టీ.పీ.టీ.ఎఫ్. జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు ఖండించారు.కూసుమంచి మండల సబ్ కమిటీ సమావేశం మదనాచారి గారి అధ్యక్షతన జరిగిన సమావేశం లో వారు మాట్లాడుతూ హెల్త్ కార్డుల విధివిధానాలు రూపొందించి వెంటనే ట్రస్ట్ ను ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్ అయిన 15 వేలమంది ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రిటైర్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నీ క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉపాధ్యాయుల డిఏ బకాయిలు విడుదల చేయాలని, బకాయి ఉన్న ఐదు డిఏ లను ప్రకటించాలని, హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని, పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, 2003 డిఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ అమలు చేయాలని, కెజిబివి, సమగ్ర శిక్షా ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని, సమ్మె కాలపు వేతనం మంజూరు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే సరైన మార్గమని పోరాటాలకు ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని కోరారుజనాభా లెక్కలు పూర్తి అయినందున ఉపాధ్యాయుల బదిలీల ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలని కోరారు.టీ.పీ.టీ.ఎఫ్. మండల సబ్ కమిటీ బాధ్యులు టి నాగేందర్, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి, వేరే సంఘంలో చేరడాన్ని కూసుమంచి మండల సబ్ కమిటీ అభినందించింది. గతంలో సంఘంలో పని చేసుకుంటూ రెండు మూడు మార్లు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి, క్రమశిక్షణ చర్యలకు గురికాబడినాడు. అప్పటినుండి నేటి వరకు తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానందున టి పి టి ఎఫ్ మండల సబ్ కమిటీ నుండి, ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసి సంఘం నుండి టి పి టి ఎఫ్ కూసుమంచి మండల సబ్ కమిటీ బహిష్కరించడం జరిగినది. జిల్లా ఉపాధ్యక్షులు జి మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి బద్రు, మండల జిల్లా కౌన్సిలర్స్ నరసింహారావు, వీరన్న, మండల సబ్ కమిటీ బాధ్యులు శివరావు, శంకర్,ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# మద్దినేని శ్రీనివాసరావు భౌతికయానికి నివాళులు అర్పించిన అంబటి



**చింతకాని జూన్ 15 ప్రజాజ్యోతి:** నాగులవంచ గ్రామస్తులు మద్దినేని శ్రీనివాసరావు అకాల మరణాన్ని చింతిస్తూ వారికి వారి కుటుంబ సభ్యులకు నాగులవంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రగాఢ సంతాపం తెలియజేస్తు వారి కుటుంబాన్ని ఓదారుస్తున్నా చింతకాని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలస్యం బసవయ్య నాగులవంచ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శ్రీనివాసరావు వార్డు మెంబర్ గురిజాల జయకుమార్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# నకిలీ విత్తనాలను అరికట్టాలి

- వ్యాప్ ద్వారా యూరియాను కొనుగోలను రద్దు చేయాలి
- రైతంగ సమస్యలపై తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ రైతు సంఘం నాయకులు



**పాలేరు ఆర్.సి జూన్ 15 ప్రజాజ్యోతి** ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలతో రైతాంగం తీవ్ర నష్టాలు చూస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం నకిలీ విత్తనాలు అరికట్టి రైతన్న ఆదుకోవాలని, మండలంలో నకిలీ విత్తనాలతో రైతుల తీవ్రంగా నష్టపోయి, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యూరియా ను యాప్ ద్వారా కొనుగోలును పూర్తిగా రద్దుచేసి, రైతులకు అవసరమైన యూరియాను వ్యాప్ ద్వారా కాకుండా, పాత పద్ధతిలో ఎప్పుడు లాగే మార్కెట్లలో రైతులకు సులువుగా దొరికే విధంగా యూరియాను రైతులకు అందుబాటులోకి తేవాలని ,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యను పరిష్కరించాలని కోరుతూసోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సైదులు ను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ కార్యదర్శి బిక్కసాని గంగాధర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే అనోచిత నిర్ణయాల వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, నకిలీ విత్తనాలను అరికట్టంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయయని విమర్శించారు. రైతులకు అందుబాటులో కాంప్లెక్స్ ఎరువులను ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెంచిన ఎరువుల రేటును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని మండలంలోని వివిధ చెరువులను ,కాలువలను మరమ్మతులు చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్, మే నెలలో రైతాంగం నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న, వరి, ధాన్యం డబ్బులు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని, పెండింగ్ లో ఉన్న రైతు భరోసా డబ్బులను రైతు ఖాతాలో జమ చేయాలని, రైతులకు సరిపడా నాణ్యమైన విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేగొమ్మ సొసైటీ చైర్మన్ బడేటి శ్రీనివాస్, తెలంగాణ రైతు సంఘం మండల నాయకులు పందిరి వీరారెడ్డి తెల్లమేకల మాధవరావు, పాసిని వీరభద్రం, పి. ప్రసాద్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి చక్రి, పాల్గొన్నారు.

# కల్లూరు లో ప్రజావాణి

- ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారానికి సబ్ కలెక్టర్ ఆదేశాలు




**కల్లూరు, జూన్ 15: ప్రజా జ్యోతి** కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ గ్రామాలు, మండలాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రజల నుండి వినతులు ఫిర్యాదులు నేరుగా స్వీకరించారు. ప్రజావాణి వేదికపై రెవెన్యూ, పంచాయతీరాజ్, వ్యవసాయం, విద్యుత్, పౌరసరఫరాలు తదితర శాఖల అధికారులు హాజరై ప్రజల సమస్యలను ఆలకించారు. ప్రజలు అందజేసిన ప్రతి అర్జీని సబ్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు సమస్యల స్వభావాన్ని అడిగి తెలుసుకుని వాటిని తక్షణ పరిష్కారానికి సంబంధించిన శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు పారదర్శకంగా సమర్థవంతంగా సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా నిర్భయంగా ప్రజావాణి ద్వారా తెలియజేయాలని ఆయన కోరారు. వచ్చిన ప్రతి దరఖాస్తును ట్రాక్ చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులంతా దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



**కారేపల్లి, జూన్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించబడిన తోటకూరి రాంబాబును ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాంబాబుకు చాలా కప్పి సన్మానించారు. అనంతరం అధ్యక్షులు రాంబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. బర్త్డే కేకు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి బానోత్ రాంమ్మూర్తి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, సర్పంచ్ లు మేదరి వీర ప్రతాప్(టోని), భానోత్ హీరాలాల్, ఇస్లావత్ రాజు, వాంకుడోత్ హన్మంతరావు, భూక్య బాలు, ఈసం మోతీరస్వామి, ఉండం రాఘవులు, బానోత్ పద్మ వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య, సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్ మనియార్, గుడిపూడి తిరుమలరావు,ఎండీ. యాకూబ్ అలీ , బోళ్ల రమేష్, షఫీ, పిట్టల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ,నాసిరక విత్తనాల పంపిణీని అరికట్టాలి...సీపీఎం డిమాండ్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున రైతులకు పంపిణీ చేసే విత్తనాలు నాసిరకం,నకిలీ విత్తనాల బెడదను అధికారులు అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల అధ్యక్ష,కార్యదర్శులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, తోట పెద్ద వెంకటరెడ్డి అన్నారు.తెలంగాణ రైతు సంఘం ఖమ్మం రూరల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఖమ్మం రూరల్ డిప్యూటీ తాసిల్దార్ సంపత్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో రైతులకు ప్రభుత్వం 50% సబ్సిడీతో పంపిణీ చేసే పచ్చిరొట్ట,మొక్కజొన్న, ప్యాడీ తదితర విత్తనాలు మేలురకం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన రైతులకు నాసిరకం,నకిలీ విత్తనాలు పంపిణీ జరిగే అవకాశం ఉందని గతంలో ఇలా జరిగిందని కావున అధికారులు ముందే పసిగట్టాలని విజ్ఞప్తి చేశారు.గతంలో రైతులకు నాసిరకం,నకిలీ విత్తనాలు పంపిణీ చేయటం వలన రైతులు ఎంతో నష్టపోయారని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా రైతులకు ఎరువులు,పురుగుమందు నాణ్యమైనవి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. మొక్కజొన్న మార్క్ ఫెడ్ ద్వారా అమ్మి సుమారు 45 రోజులు అవుతున్న ఇంకా రైతుల ఖాతాల్లో డబ్బులు జమకాలేదని అధికారులు చొరవ చేసి రైతుల ఎకౌంట్లో నగదు జమ అయ్యేలా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు,నందిగామ కృష్ణ,ధనియాకుల రామయ్య, కొండం కరుణాకర్, చెరుకూరి రామకృష్ణ, దండగల రాంబాబు ఉన్నారు.

# రిపోర్టర్ రేగళ్ల శ్రీనుకు పరామర్శ

- పరామర్శించిన సిపిఎం నాయకులు



**బోనకల్, జూన్ 15 (ప్రజా జ్యోతి):** బోనకల్ మండల సూర్య రిపోర్టర్ రేగళ్ల శ్రీనివాసరావు మాతృమూర్తి రేగళ్ల వెంకటలక్ష్మి శనివారం రాత్రి గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని సోమవారం సిపిఎం నాయకులు వారి స్వగృహానికి వెళ్లి రేగళ్ల వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రేగళ్ల వెంకటలక్ష్మి ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. రేగళ్ల నాగేశ్వరరావు కుటుంబంతో మాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, వారి సతీమణి ఆకస్మిక మరణం బాధాకరమని ఈ సందర్భంగా తెలియజేశారు. పరామర్శించిన వారిలో సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, సిపిఎం జిల్లా నాయకులు, పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు, నాయకులు చాపల మడుగు శ్రీనివాసరావు, పంతంగి శ్రీనివాసరావులు ఉన్నారు.

# రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

- ♦ తహసీల్దార్ కు రైతు సంఘం వినతి



**కారేపల్లి, జూన్ 15, ప్రజాజ్యోతి :** ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని రైతులకు అవసరమైన విత్తనాలు , ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేసింది. రైతు సమస్యలపై సోమవారం ప్రజావాణిలో సింగరేణి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలు జరకుండా నిఘా పెట్టాలని వినతిలో కోరారు. ప్రభుత్వం ఇస్తానన్న రూ.2లక్షల రైతు రుణామాఫీ 60 శాతం మంది రైతులకు అమలు కాలేదని, బ్యాంకులలో రూ.2లక్షల పైబడి ఉన్న రైతులందరి రూ.2లక్షల మాఫీ వర్తింప చేయాలని వినతిలో డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు లు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇస్తానన్నా రైతు భరోసా రభీలో అరకొరగా అందించిందని, ఖరీఫ్ ప్రారంభమైన రైతు భరోసా విడుదలపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయటం లేదన్నారు. ఎరువుల ధరలు విపరీతంగా పెరగటంలో చిన్న సన్నకారు రైతులకు వ్యవసాయం భారంగా పరిణమించిందన్నారు. రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలన్నారు. పోడు సాగు చేసుకుంటున్న పేదలకు హక్కు పత్రాలు లేక పోవటంతో ఇబ్బందులు పడుతున్నారని పేదలు సాగు చేస్తున్న పోడు హక్కు కల్పించాలన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు తలారి దేవప్రకాశ్, వాసం భాస్కర్ తదితరులు ఉన్నారు.

# వెంకటాపురం గ్రామంలో, ఘనంగా మల్లు,బట్టి విక్రమార్క, పుట్టినరోజు వేడుకలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్య మంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు స ంద ర్భంగా, మండల పరిధిలోని వెంక టాపుర ం గ్రామంలో సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బట్టి విక్రమార్క కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ, యొక్క కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశ్వరరావు రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల, క్రమిస్ట్ అండ్, డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి బూస్పల్లి వెంకటరెడ్డి, వెన్నపూస వెంకటరెడ్డి, మేకల రమేష్, నరాల గోపాల్ రెడ్డి, బూసుపల్లి జగన్, కాటూరి మరియదాసు ఇనుపలూరి ఆనందరావు, అంతోని అభి, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

- మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు



**తారేపల్లి జూన్ 15, ప్రజాజ్యోతి:** ప్రతి విద్యార్థిని ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చేర్పించండని సింగరేణి మండల విద్యాశాఖ అధికారి డి. జయరాజు అన్నారు. సోమవారం ఆయన మండల విద్యా వనరుల కేంద్రంలో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం విద్య వ్యవస్థ పైన ప్రత్యేక దృష్టి పెట్టింది, అందులో భాగంగా ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు మధ్యాహ్న భోజనం AI కంప్యూటర్ ఆధారిత బోధన డిజిటల్ తరగతులు ఉదయం విద్యార్థులకు రాగిజావ ప్రభుత్వం కల్పిస్తుంది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాల బోధించే ఉపాధ్యాయులు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయలచే బోధన కొనసాగుతుంది. పెదక విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలల చేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విశ్వనాథపల్లి ఉన్నత పాఠశాల విశ్వనాథపల్లి ప్రాథమిక పాఠశాల బొక్కల తండా ప్రాథమిక పాఠశాల కారేపల్లి సందర్శించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది.

## సొంతింటి కలకు ప్రభుత్వ అర్ధిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
- వేగంగా నిర్మాణ పనులు జరిగేలా సమన్వయంగా అధికారులు చర్యలు చేపట్టాలి
- వెలుగుమట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వెలుగుమట్ల లబ్ధిదారులకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోని, త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. సోమవారం వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాల పనుల పై పలు సూచనలు చేశారు. నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి,లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయని, పునాదులు, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత,స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్ధిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు.లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్ధం చేయాలని అన్నారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బాలు కోసం వెళ్లి...

- ప్రహారీ గోడ కూలి...విద్యార్థికి తీవ్ర గాయాలు.



**నేలకొండపల్లి, జూన్ 15 ప్రజా జ్యోతి:** క్రికెట్ బాలు తీసేందుకు వెళ్లి ప్రహారీ గోడ కూలి విద్యార్థికి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం లో బత్తిని వరుణ్ (13) అనే విద్యార్థి గ్రామంలో మిల్లు సమీపంలో సోమవారం తోటి విద్యార్థులతో కలిసి క్రికెట్ ఆడుతున్నారు. ఈ సమయంలో క్రికెట్ బాలు దూరంగా పడటంతో దానిని తీసుకొచ్చేందుకు ముగ్గురు వెళ్లారు. శిధిలావస్థలో ఉన్న ప్రహారీ గోడ అవతల పడటంతో వరుణ్ ను బాలు ను కిందకు వంగి తీయాలని సహచరులు చెప్పటంతో గోడ పై నుంచి వంగి బాల్ తీసే క్రమంలో ఒక్కసారిగా గోడ కూలింది. దీంతో చెవి పూర్తిగా తెగింది. కాళ్లు విరిగాయి. కింద వరస పళ్లు ఊడిపోయాయి. నడుం బాగం దెబ్బతిని కదలలేని స్థితిలో బాలుడు ఉన్నాడు. ప్రమాదం సమాచారం తెలుసుకున్న 108 సిబ్బంది ఘటనా స్థలం కు చేరుకుని బాలుడు ను నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ నియామకం

- ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా కాసోజు శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా కరుణాకర్ సుదగాని









**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

హక్కు చట్ట పరిరక్షణ కమిటీ విస్తరణలో భాగంగా ఖమ్మం జిల్లా కమిటీకి నూతన బాధ్యులను నియమించారు. సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశాల మేరకు,తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయం, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగెండ్ల వెంకటేష్ సిఫార్సుల ఆధారంగా ఈ నియామకాలు చేపట్టినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి.ఈ మేరకు కాసోజు శ్రీధర్‌ను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా, నియమించారు.కరుణాకర్ సుదగానిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ,నియామక పత్రాలను జారీ చేశారు. ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి చట్టబద్ధమైన మార్గాల్లో పోరాటాలు నిర్వహించడం, సంస్థను గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు సంస్థ ఆశయాలకు అనుగుణంగా పని చేస్తూ, ప్రజల హక్కుల పరిరక్షణకు అంకితభావంతో కృషి చేస్తారని,నాయకత్వం ఆశాభావం వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా సామాన్య ప్రజలకు న్యాయం అందించడంలో కమిటీ కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజలకు అవసరమైన సమాచారం అందేలా చేయడమే సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే సంస్థ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్తంగా కమిటీల పునర్వ్యవస్థీకరణ కొనసాగుతోందని, అన్ని జిల్లాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, పారదర్శక పాలన సాధనకు సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన ఆయుధమని, దాని పరిరక్షణకు కమిటీ నిరంతరం కృషి చేస్తుందని, వెల్లడించారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ అధ్యక్షులు ఎటి ఆంజనేయులు చేతుల మీదుగా కాసోజు శ్రీధర్, కరుణాకర్ సుదగానిలకు నియామక పత్రాలను అందజేశారు.నూతన బాధ్యులకు సంస్థ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఖమ్మం జిల్లాలో సంస్థ కార్యకలాపాలు మరింత విస్తరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 18న జర్నలిస్టుల ఛలో హైదరాబాద్

- ఉదయం 10 గంటలకు గన్ పార్క్ నుంచి ర్యాలీ ప్రారంభం
- అధిక సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు మామిడి సోమయ్య పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జర్నలిస్టుల సమస్య పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈ నెల 18వ తేదీన జర్నలిస్టుల "ఛలో హైదరాబాద్"కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.18 ఉదయం 10 గంటలకు రాష్ట్రం నలుమూలల నుంచి హైదరాబాద్ కు తరలివచ్చే జర్నలిస్టులతో అసెంబ్లీ వద్ద గల గన్ పార్క్ నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈ నిరసన ప్రదర్శనలో జర్నలిస్టులతో పాటువివిధ పత్రికల నిర్వహకులు, కేబుల్ టీవీ నిర్వాహకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ జర్నలిస్టుల పట్ల స్వరాష్ట్రంలోనే పాలకుల వివక్ష కొనసాగుతుందని, ముఖ్యంగాచిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగానే వివక్ష కొనసాగుతుందని ధ్వజమెత్తారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు రెండేళ్ళుగా అడ్వర్టైజ్మెంట్ బిల్లులు ఇవ్వలేదని,అడ్వర్టైజ్మెంట్స్ తగ్గించారని అన్నారు. అన్ని మీడియా సంస్థలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బిల్స్ వెంటనే ఇవ్వాలని, చిన్న, మధ్యతరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పత్రికలకు ఎంప్యానల్ తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని, చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని కోరారు.జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా హెల్త్ కార్డులు, భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్ళకు అక్రెడిటేషన్ కార్డులు పెంచాలని, ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ టీవి) న్యూస్ ఛానళ్ళకు ఆక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని,డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల కేటాయింపు విషయంలో ప్రభుత్వం ఇంత వరకు సరైన నిర్ణయం తీసుకోకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్నదని, ఈ ధోరణి విడనాడి కొత్త పాలసీతో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదే విధంగా సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు.ఈ డిమాండ్ల సాధనకై ఈనెల 18న తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు





**నేలకొండపల్లి, జూన్ 15 ప్రజా జ్యోతి:** నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా కేక్ కట్ శుభాకాంక్షలు అనంతరం వికలాంగులకి, వృద్ధులకు పులిహోర పంపిణీ చేశారు... బొందయ్య,ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ రేగురి వాసవి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు దోస్పాటి శేఖర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ,నేలకొండపల్లి మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు,మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,గండు సైదులు,పసుపులేటి ఉపేందర్,చెరుకు రంగయ్య,లింగం వెంకన్న,లింగం శీను,నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,కోడి రెక్కల వినోద్,పాలేరు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కో కో ఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్,గండు జానయ్య,కైలాసపు గోపి,రాయపూడి రోహిత్,తోట వాసు,మన్నె నరేష్,కాసాని సందీప్,గోనెగుంట్ల కోటేశ్వరరావు,గంధం నాగరాజు,కొమ్మూరి నరేష్,అనంతు మనోజ్,ఎర్ర శివ,కాసాని సత్యనారాయణ, కడియాల నరేష్, సమ్మెటి శివ గణేష్,మాజీ ఎంపీటీసీ మారుతి సైదులు,sk లాల్ పాషా,మహబూబ్ పాషా,బచ్చలకూరి నాగేశ్వరరావు,బచ్చలకూరి సందీప్,షేక్ సైదా,పెద్దపాక ముత్తయ్య,బాలబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు..